వరద నీటిలో పరిశ్రమలు



పరిశ్రమ ఆవరణలో వర్షంనీరు



మరో పరిశ్రమలోని షెడ్డులో నిలిచిన వరద నీరు

- నిలిచిన ఉత్పత్తులు
- అయోమయంలో యాజమాన్యాలు
- రంగంలోకి అధికారులు

జిన్నారం(పటాన్‌చెరు): పాలకుల, అధికారుల నిర్ల క్ష్యంతో నిత్యం సమస్యలు పెరిగిపోతున్నాయి. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో పరిశ్రమలు సైతం నీట మునుగుతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం సరైన డ్రైనేజీ, నీటికాలువలు లేకపోవటమే. వరుసగా కురుస్తున్న వర్షాలతో పరిశ్రమల యాజ మాన్యాలు తమ ఉత్పత్తులను నిలిపివేస్తున్నాయి. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో జిన్నారం మండల పరిధిలోని గడ్డపోతారం పారిశ్రామికవా డలోని వివిధ పరిశ్రమలు నీట మునుగుతున్నాయి. వర్షంనీరు బయటకు వెళ్లేందుకు సరైన కాలువలు లేకపోవటంతో ఉత్పత్తులు నిలిచిపోతున్నాయి. పైభాగం నుంచి కింది భాగం వరకు ఉండాల్సిన కాలువ కాలువలను అక్రమార్కులు కబ్జాలు చేయ టంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అధి కారులు సైతం ఈ సమస్యను పరిష్కరించకపోవ టంతో సమస్య మరింత జఠిలంగా మారడంతో ఇటీ వల వివిధ పరిశ్రమల ప్రతినిధులు సమస్యలను మంత్రి కేటీఆర్, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వారి ఆదేశాల మేరకు ఆర్డీఓ రవీందర్‌రెడ్డి, పీసీబీ ఈఈ కుమార్‌పాఠక్, ఇరిగేషన్ శాఖల అధికారులు పారిశ్రామికవాడలో పర్యటించి సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలను ప్రారంభిం చారు.

ఇబ్బందులు తప్పడంలేదు

భారీగా కురుస్తున్న వర్షాలతో తమ పరిశ్రమ పూర్తిగా వరదనీటితో నిండిపో తోంది. దీంతో పరిశ్రమలో ఉత్పత్తులను నిలిపివేయాల్సి వస్తోంది. సమ స్యను పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. సమస్య పరిష్కారం అవుతుందని ఆశిస్తున్నాం. – ఎస్‌వీఎస్ రావు, పరిశ్రమ ప్రతినిధి

చర్యలు ప్రారంభిస్తాం

పరిశ్రమల్లోకి వర్షంనీరు చేరకుండా బయటికి వెళ్లేవిధంగా చర్యలు ప్రారంభిం చారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఇటీవల ఆయాశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించాం. సత్వరమే సమస్య పరిష్కారం అవుతుంది. – రవీందర్‌రెడ్డి, ఆర్డీఓ

గొల్ల, కురుమల అభ్యున్నతికి కృషి

- ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కల్హేర్(నారాయణఖేడ్): గొల్ల, కురుమల అభ్యున్న తికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. సిర్గాపూర్ మండల కేంద్రంలో బుధ వారం గొల్ల, కురుమలకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిర్గాపూర్‌లో ఇప్పటివరకు 102 యూనిట్లు గొర్రెలను పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బీఆర్‌ఎస్ శ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, వెటర్నరీ డాక్టర్ సయ్యద్ ముస్తాఖ్, సర్పంచ్ జంగం స్వప్న సంజీవరెడ్డి, బీఆ ర్‌ఎస్ మండల అధ్యక్షుడు సంజీవరావు, నాయకులు శ్రీనివాస్‌రావు, రమేష్, అంబేడ్కర్ సంఘం అధ్య క్షుడు బాబు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు



గొర్రెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కంగ్టి(నారాయణఖేడ్): మండల పరిధిలోని గాంధీన గర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు బుధవారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్ర మంలో మండల రైతు సమన్వయకర్త కోట ఆం జనేయులు, అంబాజీ, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్య క్షుడు దత్తురావు, అంజయ్యచారి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

- ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్: బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. పట్ట ణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్‌హాల్‌లో దివ్యాంగులకు ఇటీవల ప్రభుత్వం పెంచిన ఆసరా పింఛన్ల పథకం ప్రొసిడింగ్ పత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో అర్హులైన దివ్యాంగులు 3,500 మంది వరకు ఉన్నార న్నారు. ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమం అనేక సం క్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని వివ రించారు. బీఆర్‌ఎస్ బలోపేతం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, న్యాల్‌కల్ ఎంపీపీ అంజమ్మ, మొగుడంపల్లి జెడ్పీటీసీ అరుణామోహన్ రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు మొహియొద్దీన్, రాజ య్యస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ, నర్సింహు లుయాదవ్, నర్సింహారెడ్డి, జగదీశ్వర్ పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

ఝరాసంగం(జహీరాబాద్): ప్రజలు పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్‌ఐ రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఝరాసంగం పోలీస్‌స్టేషన్ ఆవరణలో గణేష్ మంటపాల నిర్వా హకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంటపాల నిర్వాహకులు అన్ని శాఖల అధికా రులతో అనుమతులు తీసుకోవాలని సూచిం చారు. సమావేశంలో ఎస్‌ఐ 2 కృష్ణగౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌గార్డెన్‌లో శాంతి కమిటీ సమావేశం

సదాశివపేట(సంగారెడ్డి): వినాయక నవరాత్రి ఉత్సవాలును ప్రశాంత వాతావరణంలో శాంతి యుతంగా జరుపుకోవాలని ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్ నిర్వాహకులకు సూచించారు. బుధ వారం పట్టణంలోని ఎస్‌గార్డెన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి ఆటంకాలు లేకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు. సమా వేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతా గోపాల్, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ పిల్లోడి విశ్వ నాథం, మాజీ కోఆప్షన్‌మెంబర్ అక్బర్‌హుస్సేన్, మాణిక్‌రావు, రియాజోద్దీన్, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

పీస్ కమిటీ సమావేశం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పండగలను ప్రశాంత వాతావరణం జరుపుకోవాలని కోరుతూ కొల్లూరు ఇన్‌స్పెక్టర్ సంజయ్‌కుమార్ బుధవారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరులో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా శాంతిభద్రతలకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఎస్‌ఐ రమేష్ పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

- అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి
- సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

మనూరు(నారాయణఖేడ్): అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. ఎంపీపీ కొంగరి జయశ్రీమోహన్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం మం డల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. తండాలకు రోడ్లు లేవని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేద న్నారు. మాయికోడ్, రాణాపూర్ తండాలకు బీటీ రోడ్లు మంజూరైనట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసేవిధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని సూచిం చారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తహసీల్దార్ మల్లే శ్‌కుమార్, ఎంపీడీఓ షాజిలోద్దిన్, పీఆర్‌ఏఈ బాల్ లింగం, ఏఓ శ్రీనివాస్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ అశోక్ రెడ్డి, ఐకేపీ ఏపీఎం వంశీకృష్ణ పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడలు ముఖ్యం

నారాయణఖేడ్: విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలూ ముఖ్యమని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి తెలి పారు. ఖేడ్ తహశీల్ గ్రౌండ్‌లో బాలబాలికలకు అం డర్–14, అండర్ –17 విభాగాల్లో రెండు రోజుల మండలస్థాయి వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలను బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మీబాయిరవీందర్‌నాయక్, బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్ చౌహాన్, పీఈటీలు మారుతి, అబ్దుల్ సాజీద్‌తోపాటు మండ లంలోని పీఈటీలు పాల్గొన్నారు. తడ్కల్ మండలం లోని గాంధీనగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు యేసు, సుభాశ్, హన్మాండ్లు, మొండి సాయిలు, జైపాల్, లాలయ్య, సాయిలు, భూమయ్య, అశోక్, ఏసయ్య, శ్రీను, విఠల్ తదితరులు తమ అనుచ రులతో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

‘ఎమ్మెల్యే క్రాంతికిరణ్ గెలుపునకు కృషిచేస్తాం’

సంగారెడ్డి మున్సిపాలిటీ: అందోలు అసెంబ్లీ నియో జకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేస్తామని బీఆర్‌ఎస్ సీనియర్ నేత పల్లె సంజీవయ్య తెలి పారు. చౌటకూర్ మండలం శివంపేటలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవ ర్గంలో ఎలాంటి అసమ్మతి గ్రూపు తగదాలు లేవని, అందరం కలసికట్టుగానే ఉన్నామన్నారు. తాను గ్రూపులను ప్రోత్సహిస్తున్నానంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వీరేశెట్టి తదిత రులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనానికి భూమిపూజ

సంగారెడ్డి మున్సిపాలిటీ: పట్టణంలోని సీఎస్‌ఐ చర్చి ఆవరణలో బుధవారం బీఆర్‌ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ రూ.20 లక్షలతో చేపట్టనున్న కమ్యూనిటీ భవనానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా చర్చి నిర్వా హకులు చింతా ప్రభాకర్‌ను ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ విజయ లక్ష్మీరవి, మున్సిపల్ కమిషనర్ సుజాత, మార్కెట్ చైర్మన్ ప్రభుగౌడ్, మాజీ సీడీసీ చైర్మన్ విజేందర్ రెడ్డి, నాయకులు గోవర్ధన్‌నాయక్, డాక్టర్ శ్రీహరి, వెంకటేశ్వర్లు, నర్సింహులు, చర్చి సభ్యులు జార్జ్ ఎబినేజర్ రాజ్, గిరిప్రసాద్, సత్యానందం మధుకు మార్, జీవన్ కుమార్, ఇస్సాక్ పాల్గొన్నారు.

పొలాలకు వెళ్లే దారిని పునరుద్ధరించాలి

కొండాపూర్(సంగారెడ్డి): రైతులు పొలాలకు వెళ్లే దారిని పునరుద్ధరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ అనితకు బుధవారం వినతిపత్రం అం దజేశారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ మం డల కేంద్రంలో 50ఏళ్లుగా 60 మందికి రైతులు తమ పొలాలకు వెళ్తున్న దారిని గ్రామానికి సంబంధిం చిన ఓ వ్యక్తి గతేడాది నుంచి తోవను దున్నివేయ డంతో రైతులు కింది పొలాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత సంవ త్సరం పండించిన పంటను ఇంటికి తీసుకురావ డానికి దారి లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బం దులకు గురయ్యారని గుర్తు చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు, గ్రామ పరిపాలన యంత్రాం గం వెంటనే స్పందించి దారిని పునరుద్ధరించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో రైతు సంఘం గ్రామ కమిటీ కార్యదర్శి లియాఖత్‌అలి, శ్రీకాంత్, శేఖర్, రఫీ, మోహన్, కృష్ణ ఉన్నారు.

సురభి పరిశ్రమ పనులు నిలిపివేయాలి

హత్నూర (సంగారెడ్డి): మండలంలోని వడ్డేపల్లి శివారులో ఉన్న సురభి పరిశ్రమలో రాత్రి వేళలో చేప డుతున్న పనులను నిలిపియాలని కోరుతూ వడ్డేపల్లి ఎల్లమ్మగూడ, సాధునగర్ గ్రామాలకు చెందిన ప్రజలు పరిశ్రమ సమీపంలో బుధవారం ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయన పరిశ్రమ వల్ల పంట పొలాలు పాడే ప్రమాదం ఉందని కొన్ని నెలలుగా ఆందోళన చేస్తున్నప్పటికీ పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యంగా రాత్రి వేళల్లో పనులు చేపడుతున్నట్టు వాపోయారు. అధికారులు స్పందించి పనులను నిలిపివేయించాలని డిమాండ్ చేశారు.



ధర్నా చేస్తున్న గ్రామస్తులు



సంగారెడ్డి టౌన్: మోకాళ్లపై నిల్చొని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు



హత్నూర తహసీల్దార్ కార్యాలయం ఎదుట..



నారాయణఖేడ్‌లో...

అంగన్‌వాడీల వినూత్న నిరసన

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లావ్యాప్తంగా అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారంతో మూడో రోజుకు చేరుకుంది. సమ్మెకు సీఐటీయూ తదితర కార్మిక సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. పలుచోట్ల అంగన్‌వాడీలు మోకాళ్లపై నిల్చొని నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దిగొచ్చేవరకూ సమ్మె విరమించబోమని స్పష్టం చేశారు. - సాక్షి నెట్‌వర్క్

క్లుప్తంగా

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



మోకాళ్లపై నిల్చొని నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

సంగారెడ్డి టౌన్: సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యో గులను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని ఆ సంఘం జిల్లా కమిటీ అధ్యక్షుడు శేషాద్రి డిమాండ్ చేశారు. కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చేపట్టిన దీక్షలో భాగంగా బుధ వారం మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శేషాద్రి మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే వరకు దీక్షలను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో దత్తు, నరేష్, రాజు ధనలక్ష్మి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌కు ఘన స్వాగతం



కేటీఆర్‌తో మాట్లాడుతున్న చింతా ప్రభాకర్

సంగారెడ్డి మున్సిపాలిటీ: జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల శంకుస్థాప నకు విచ్చేసిన మంత్రి కేటీఆర్‌కు చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనా రాయణ, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ భిక్షపతి, జైపాల్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, వెంక టేశ్వర్లు, రషీద్, సాబేర్, జలేందర్, లాడే మల్లే శం, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పనులు

కోహీర్(జహీరాబాద్): కోహీర్ పట్టణంలోని ప్రధాన రహదారి నిర్మాణం పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. రూ.1.40 కోట్ల ఆర్‌అం డ్‌బీ నిధులతో స్థానిక పోలీస్‌స్టేషన్ చౌరస్తా నుం చి మౌలానా మొహిజోద్దీన్ దర్గా వరకు రోడ్డు నిర్మించనున్నారు. చాలాకాలంగా ఈ రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సీసీ రోడ్డు నిర్మాణంతో కష్టాలు తీరనున్నాయని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పనులు పూర్తి చేయాలి

మునిపల్లి(అందోల్): మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో చేపట్టిన పనులను త్వరితగ తిన పూర్తి చేయాలని ఎంపీడీఓ హరినందన్ రావు అన్నారు. బుధవారం ఎంపీపీ సమావేశ మందిరంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో గ్రామాల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ పనులు, హరిత హారం, చెత్త తొలగింపు, సీసీ రోడ్ల నిర్మాణం, మురుగు కాలువల నిర్మాణం తదితర అభివృ ద్ధి పనులపై చర్చించారు. కార్యక్రమంలో ఎం పీఓ అంజలిదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నాణ్యమైన గొర్రెలు అందించాలి

సంగారెడ్డి మున్సిపాలిటీ: గొర్రెల పంపిణీలో భాగంగా ప్రభుత్వం ఇస్తున్న జీవాలు అనారోగ్యం బారిన పడుతున్నాయని, నాణ్యమైనవి అందించాలని కోరుతూ తెలం గాణ గొర్రెల, మేకల పెంపకందారుల సంక్షేమ సంఘం నాయకులు కోరారు. ఆ మేరకు బుధ వారం కలెక్టర్ శరత్, పశుసంవర్ధక శాఖ జెడీ వసంత కుమారిని కలిసి వినతిపత్రం ఇచ్చారు.

భార్య అదృశ్యంపై భర్త ఫిర్యాదు

పటాన్‌చెరు టౌన్: భార్య అదృశంపై భర్త ఫిర్యాదు చేసిన సంఘటన అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...తమిళనాడుకు చెందిన మోహన్‌దాస్ హరిచంద్ర ఆతని భార్య సౌందర్యదర్శిని కలిసి ఆగస్టు 15న అమీన్‌పూ ర్‌లో రెస్టారెంట్ ఏర్పాటు చేసేందుకు వచ్చి అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. ఈ క్రమం లో సెప్టెంబర్ 12న ఇంటి నుంచి బయటికు వెళ్లిన సౌందర్యదర్శిని తిరిగి ఇంటికి రాకపోవ డంతో భర్త ఆమె కోసం స్థానికంగా ఎంత వెతి కినా ఆచూకీ లభించలేదు. దీంతో భార్య అదృ శంపై భర్త మోహన్‌దాస్ బుధవారం పోలీ సులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

టికెట్ కేటాయింపుపై పునరాలోచించాలి

పటాన్‌చెరు: పటాన్‌చెరు టికెట్ కేటాయింపుపై పునరాలోచించాలని శాసన మండలి డిప్యూటీ చైర్మన్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్య క్షుడు బండ ప్రకాష్‌కు బుధవారం ముదిరాజ్ జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకరబోయిన మహేష్, ఉమ్మడి మెదక్ జిల్లా ముదిరాజ్ సం ఘం నాయకులు వినతిపత్రం అందజేశారు.

సంక్షిప్త వార్తలు

◆ నాకు న్యాయం చేయండి

జిన్నారం(పటాన్‌చెరు): నాపేరుపై ఉన్న భూమిని కొంతమంది ఇతరుల పేర్లమీదకు మార్చారని, నాకు న్యాయం చేసేలా అధికారులు చర్యలు తీసు కోవాలని ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. బాధి తురాలు తెలిపిన వివరాల ప్రకారం.. మండలం లోని కిష్టాయిపల్లి గ్రామానికి చెందిన మద్దూరి వీరమ్మ పేరు మీద 42/3/5 సర్వేనంబర్‌లో 2.13 ఎకరాల అసైన్డ్ భూమి ఉంది. ఈ భూమి వీరమ్మ పేరు మీద నుంచి నాగదివ్య పేరు మీదకు మార్చబడి ఉంది. నాకు తెలియకుండా నా భూమి ఇతరుల పేరుమీదకు ఎలా మార్చారని వీరమ్మ ప్రశ్నించారు. విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని బుధవారం ఆర్డీఓ, తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందించానని వీరమ్మ తెలిపారు.

◆ సంక్షేమ పథకాల అమలులో వివక్ష తగదు

మనూరు(నారాయణఖేడ్): సంక్షేమ పథకాల అమలులో బీఆర్‌ఎస్ నాయకులు వివక్ష చూపుతు న్నారని కాంగ్రెస్ మండల నాయకులు, రాయిపల్లి సర్పంచ్ రాంచందర్, ఎంపీటీసీ రుక్మిణిబాయి దొం డిరావు, తుల్జమ్మ, మాజీ సర్పంచ్ డిగంబర్‌రెడ్డి, బ్రహ్మనందారెడ్డి ఆరోపించారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నారాయణఖేడ్ నుంచి సిరూర్ వరకు బీటీ రోడ్డు అధ్వానంగా మారింద న్నారు. బీసీ బంధు, దళితబంధు పథకాలు అర్హు లైన వారికి అందడంలేదని వాపోయారు. సమావే శంలో నాయకులు నర్సింలు, శివగొండ, సిద్దయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, మతిన్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ సీఐటీయూను గెలిపించండి

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): ఎంఆర్‌ఎఫ్(అంకే నపల్లి) పరిశ్రమలో కార్మిక గుర్తింపు సంఘం ఎన్ని కల్లో కార్మికుల సంక్షేమానికి కృషి చేసే సీఐటీ యూను భారీ మెజారిటీతో గెలిపించాలని సీఐ టీయూ జిల్లా అధ్యక్షుడు మల్లేశం పిలుపునిచ్చారు. కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో భాగంగా బుధ వారం పరిశ్రమ ఎదుట గెట్ మీటింగ్ నిర్వహిం చారు. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జు న్, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, నాయకులు నర్సింలు,అశోక్, వేణుగోపాల్, తదితరులు పాల్గొ న్నారు.

◆ వాటా కొనేందుకు ముందుకు వచ్చిన రైతులు

జహీరాబాద్ టౌన్: రంజోల్ బాబానగర్‌కు చెందిన పలువురు రైతులు ట్రిడెంట్ చక్కెర కర్మాగారంలో వాటాను కొనేందుకు ముందుకు వచ్చారు. దీంతో సామాజిక ఉద్యమకారుడు, రైతు నాయకుడు ఢిల్లీ వసంత్ బుధవారం రైతులను సన్మానించారు.

◆ ఆయుష్మాన్ భారత్‌పై అవగాహన

కోహీర్(జహీరాబాద్): కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంపై బుధవారం కోహీర్ ప్రభుత్వ ఆస్పత్రిలో అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమం అమలుతో ప్రజలకు కలిగే వైద్యసదుపాయాల గురించి వివరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య సేవల కోఆర్డినేటర్ సంగారెడ్డి, ఆస్పత్రి సూపరిం టెండెంట్ సంధ్యారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

◆ క్రీడలు ప్రారంభం

న్యాల్‌కల్(జహీరాబాద్): విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను నిరూపించుకొనేందుకు క్రీడలు దోహదప డుతాయని ఎంఈఓ మారుతి రాథోడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని హద్నూర్ జెడ్పీహె చ్‌ఎస్ ఆవరణలో మండల స్థాయి క్రీడాపోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ సమస్యల పరిష్కారానికి కృషి

పటాన్‌చెరు టౌన్: డివిజన్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం డివి జన్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీలో పర్యటించి కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

◆ కాంగ్రెస్ పథకాలు వివరిస్తున్నాం

పటాన్‌చెరు టౌన్: గెలుపే దిశగా గడపగడపకు కాం గ్రెస్ పథకాలు వివరిస్తూ వస్తున్నామని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధారాణి అన్నారు. ఏఐసీసీ లోక్‌సభ అబ్జర్వర్ రజినాతో కలసి డివిజన్ బండ్లగూడలోని నేతాజీనగర్ కాల నీలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు.

నారాయణఖేడ్‌లో...

నారాయణఖేడ్: మండలంలో మాద్వార్, లింగనా యక్‌పల్లి, హన్మంత్‌రావుపేట్ తదితర గ్రామాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాహెర్ అలీ ఆధ్వ ర్యంలో నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ శారు.

దిష్టిబొమ్మల దహనం

సంగారెడ్డి అర్బన్: ఏడు శాతంలేని రెడ్డి, వెలమ, కమ్మ అగ్రకులాలకు ఏడు పార్టీలేమిటని, ఆ పార్టీల నాయకత్వాన్ని బీసీ ఎస్సీ ఎస్టీ సబ్బండ కులాలకు అప్పగించాలని ధర్మ సమాజ్ పార్టీ స్టేట్ సెక్రటరీ లక్ష్మణ్ మహరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని న్యూ బస్టాండ్ వద్ద రోడ్డుపై చేప ట్టిన ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో 93శాతం ప్రజలు బీసీ, ఎస్సీ, ఎస్టీలుం డగా ఏడు శాతం లేని అగ్రకులాలు బీఆర్‌ఎస్ బీజేపీ, కాంగ్రెస్, టీజేఎస్, సీసీఐ, సీపీఎం, వైఎస్ ఆర్‌టీపీలకు నాయకత్వం వహించడమేమిటని ప్రశ్నించారు. అనంతరం బీఆర్‌ఎస్, బీజేపీ, కాం గ్రెస్ పార్టీల దిష్టిబొమ్మలను దహనం చేశారు. కార్య క్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ సభ్యులు శ్రీనివాస్, జహీరాబాద్ ఇన్‌చార్జి మహేం దర్, సదాశివపేట ఇన్‌చార్జి దుర్గారాజ్, అనిల్, బాలరాజ్ పాల్గొన్నారు.